భూప్రదక్షిణి

శ్రీ మా. వి శేషాచారి

ప్రతిపదే పరీక్ష తప్పటంతో మూర్తికి మతిపోయినట్లయింది. గజినీ మహమ్మదు దండయాత్రల్ని గురించి హైస్కూలులో చదివింది జ్ఞాపకం వచ్చి తనలో తనే నవ్వుకున్నాడు. యింతకీ మోక్షం అంటూ వుంటారే అన్న సమస్య అతణ్ణి కలవరపెట్టింది. కాకపోతే ఒకసారా? రెండు సార్లా? యిది ఆగోసారి యింటరు గ్రూపు పరీక్ష కెళ్ళి తప్పటం. అదేం ఖర్మమో కాని ప్రతిసారి యీమూరు తప్పక తప్పుతూ నన్నకోవటం, రిజల్టు వచ్చిన నాటికింకా చదువు మొదలు పెట్టాల్సిన పరిస్థితి. విసుగొచ్చి యీసారి చదువు మానుకున్నాడు. కాని 'మొదట్లో యీసారైనా అంతిమ విజయం మనదే' నన్న ప్రబోధవారి ధోరణిలో వున్న సత్యం నగ్నంగా నృత్యం చేసింది అతనెదట.

ఎదురింటమ్మాయి శాంత కూడా పరీక్షకి వెడుతోందన్నవార్త మిగతా విరక్తి భావాలన్నింటినీ వెనక్కి మళ్ళించి పరీక్షకి కట్టించింది ఆఖరికి అతనిచేత. బ్యాంకిలో చిల్లానాకడుతూ అనుకున్నాడు. 'ఒకసారే ఏ యకరం పొలమో యూనివర్సిటీకి రాసేస్తే సరిపోయేటట్లుంది. తడవ తడవకీ డబ్బుకట్టటం యాతనన్నా వదిలిపోతుంది. పరీక్షకెళ్ళి కూచోటమే మనపని' అని.

ఏపనైనా మొదలు పెట్టే దాకా ఉన్నంతే పుబలాటం తీరా ఆ పని మొదలు పెట్టాక వుండదు. మూర్తిని పరీక్షకి డబ్బు కట్టించే దాకా తోడ్పడిన పరిస్థితులు క్రమంగా ఎండముందు మంచులాగా కరిగిపోయినయ్. ఎదురింటమ్మాయి శాంత కాపరాని కెళ్ళటంతో ఆమె పరీక్షా తన దారి తను చూసుకుంది. పోనీ చివరికి విజయం మనదే అనుకున్నా, అదీ ఎండమావుల్లా కనపడుతోంది. చదువు సాగటం అంతేంత మాత్రమే అయింది. ఎలాగో సరిపెట్టుకొని దొరికిన విరామసమయాల్లో చదివాడు. అయినా పరీక్షకొచ్చేవలసినంత చదువు చదవలేకపొయ్యాడు. ఎప్పుడా ఎప్పుడా అనుకున్న పరీక్షలు, పదిహేను రోజుల్లో కొచ్చిందాకా మూర్తికి పెడక్కలా. రాత్రింబవళ్లూ కూర్చొన్నా రోజుకో సిజరు సిగిరెట్లటిన్ను తగలేసి అలాగే చదివాడు. "ఈ బాధంతా ఎవరు పడతారు. పోనీ మానేద్దా" మని పించింది. ఒకసారి. కాని యింట్లో ముసలాళ్ళపోరు జాస్తయింది. రిక్షాలో యింట్లో కూర్చున్న ముసిలి తండ్రి సణుగుడు ఎక్కువైంది. యింటికొచ్చిన నానా అడ్డమైన వాళ్ళతో తనని గురించి దీర్ఘమైన వుపన్యాసాలిచ్చి నిట్టూరుస్తుంటాడు అక్కడికి తనెక్కడా తప్పకుండా ప్యాసైనట్లు. పరీక్ష ప్యాసుకావటంమీదే ఆధారపడివుంది తన జన్మసాఫల్యం. "ముందుగా ప్యాసైన వాళ్లంతా మాత్రం యేం జేస్తున్నారులే" అన్న పెట్టవేదాంతమే మూర్తి నింతవరకు పట్టుదలగా చదివిస్తోంది.

చిన్నతనంలో ఎంత అల్లరిగా తిరిగినా కొంత భయసోచ్చాక వెనకటిదంతా మాసిపోతుంది. మూర్తి పరీక్ష ప్యాసుకావటంతో అతని పూర్వ దండయాత్రలన్నీ లెక్కలోకి రాలా.

మూర్తి తండ్రికూడా ఆలోచించాడు "అతణ్ణో యింటిపాడిని చేసి ఏదో వుద్యోగంలో ప్రవేశపెడితే వృద్ధాప్యంలో తనకి ఆసరాగా వుంటా" డని. పెద్దవాళ్లకి సంకల్పంఅంటూ ఏర్పడాలే కాని, అవి యింతలో కార్యరూపం ధరిస్తాయి. కనీసం బి. ఏ! అయినా పూర్తిచేద్దా మనుకున్న మూర్తి వుద్దేశ్యం వుద్దేశ్యంగానే వుండిపోయింది. పెళ్లి కావటంతో. దాంతోనే మెడమీద కాడిపడింది. స్కూలు ఫైనలు చదువుతున్న రోజుల్లో కనీసం ఏ కలెక్టరుగిరీ అయినా, చలాయిద్దా మనుకున్న మూర్తి పరిస్థితులని బట్టి తాలూకాఫీసులో గుమాస్తాగా ప్రవేశించాల్సి వచ్చింది నెలకి డెబ్బై రూపాయల జీతంమీద. ఫస్టు తారీకు వచ్చేటప్పటికల్లా వంద రూపాయలకి బడ్జెట్టు ముందుపెట్టేవాడు ముసిలి తండ్రి. కొత్తగా కాపరాని కొచ్చిన పెళ్లానికి రిబ్బన్లూ, పౌడర్లూ తేవటం అటుంచి తన స్వంత ఖర్చులే మానుకోవలసి వచ్చింది మూర్తికి గత్యంతరంలేక. మధ్యాహ్నంపూట తోటి గుమాస్తాలంతా కాఫీకెడుతుంటే తను మాత్రం సేరం చేసినవాడిలా మొహం తిప్పంచేవాడు. ఏదలాగున్నా వృద్ధాప్యంలో వున్న తండ్రిని సుఖపెడుతున్నా నన్న పారమార్థిక చింత మాత్రం అతణ్ణి వూరుకోబెట్టింది. కాని యింటి కొచ్చేసరికి అతని హృదయం చిలుకుతున్నట్లనిపించేది. తన చెల్లెళ్ళకున్న స్వతంత్రం యింట్లో తన భార్యకి లేకపోవటం వల్ల ఎంత సరిపెట్టుకుందా మనుకున్నా గాని కష్టంగానే కనిపించింది మూర్తికి. తను చెమటంతా ఓడ్చి సంపాదిస్తున్నా తన భార్య తన చెల్లెళ్ళలాగా సినిమాలు చూడటానికి బజార్లో అమ్మవచ్చిన అడ్డమైన వస్తువులు కొనడానికి వీల్లేదు. ఏమన్నా నోరు తెరిచి అన్నా తల్లి వూరుకోదు. "పెళ్ళి కాని పిల్లల్ని వాళ్ళనేం ఆడిపోసుకుంటావురా" అంటుంది. దేశంలో విప్లవాలు వస్తాయంటే వింతేముంది? ఎక్కువైన అన్నం కిడ్నుల్లో కుక్కలకి వెయ్యటం చూసి ఏ అన్నం లేనివాడు సహించి వూరుకుంటాడు? తినెంత అరిచి పెట్టుకుని ఓర్పుగా వున్నా, భార్య పోరు రోజు రోజుకీ జాస్తయింది. నిజానికి జరుగుతున్నదీ అంతే. భార్యని అనాల్సిన పనేముంది? తను సంపాదించటం తన భార్యకి కనీసకోర్కెలకూడా హక్కులేక పోవటం. విప్లవ

(13-వ పేజీ చూడండి)

వైబ్రా
గర్భాశయ రోగనివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రా మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.

రు 2-8-0

KL

కృష్ణా లేబరేటరీ
★ బెజవాడ ★

భూప్రదక్షిణ

(8-వ పేజీ తరువాయి)

భావాలు మొలకెత్తకుండానే వుండాలి గాని ఎప్పుడో ఒకప్పుడవి బైటపడకుండా వుండవు. చాటుగా లోపల్లోపలే కుములు తున్న మూర్తి ఒక్కసారిగా తిరగబడి వేరింటి కాపరం పెట్టాడు ఆ వూళ్ళోనే.

తీరా వేరుపడ్డాక గాని మూర్తికి తెలిసి రాలా కలిసి వుండటంలో వున్న సుఖం. వచ్చే జీతం రాళ్ళెటు పోతాయో గాని నాలుగో తారీకనించే అప్పుకు బయల్దేరాల్సి వచ్చేది. పోని వెళ్ళి మళ్ళా తండ్రితో కలిసి వుందామన్న ఆలోచన ఎప్పుడైనా తట్టినా అభిమానం దాన్ని పక్కకి నెట్టేసేది. ఇద్దరితో మొదలైన సంపారానికి ముగ్గురు పిల్లలు కూడా. తినో తినకో అలాగే నెట్టుకొస్తున్నాడు రోజులు.

* * *

యింటికొస్తూ ఆలోచనలో పడ్డాడు మూర్తి. "తారీకింకా నాలుగు రోజులుంది గదా. జేబులో కానీ లేకుండా ఎలాగడ పటం" అని. పొద్దుటిబట్టి ఆ ఆలోచనే అతన్ని వేధిస్తోంది. బుర్రంతా వేడెక్కింది. ఏ మీ పాలు పోవటం లేదు. అప్పుకు పోదామన్నా అందరి పరిస్థితులూ అలాగే వున్నాయి. నేల మీద పారాడుతున్న పంచె పుచ్చెళ్ళేనా సర్దుకోకుండా పడుస్తున్నాడు రోడ్డు మీద.

"ఆఫీసునించేనా?" అన్న మాటలు విన్నదాకా వాస్తవిక జగత్తులోపడలా మూర్తి. ఎవరా అనుకొని తీరా వెనక్కి తిరిగి చూస్తే ముసలితండ్రి అవుపడటం మూర్తిని చాలా బాధపెట్టింది. కష్ట సుఖాలు చెప్పుకుని కాస్తంత మనశ్శాంతి పొందుదా మనుకున్నాడు. దిక్కుమాలిన అభిమానం అడ్డొచ్చింది. జవాబియ్యకుండానే చకచకా నడిచాడు "నిన్నేరా ఆగమంటం. అలా వున్నావేం?" అంటున్న ముసలితండ్రి మాటలుకూడా వినిపించుకోకుండా "యిప్పటి క్కావలసివచ్చింది కాబోలు నేనెలా వున్నానో" గొణుక్కున్నాడు తనలో తానే.

గబగబా యింటికెళ్ళాడు పెద్దపెద్ద అంగ లేస్తూ. అసలే వుక్రోధంతో వున్న మూర్తికి "తల్లిదండ్రులను గౌరవించవలెను" అని పీఠికదిలో చదువుతున్న కొడుకుని చూడటంతో వంటికి కారం రాచినట్ల యింది. గట్టిగా పీపుమీద చరిచాడు. "పడుకోక్కా వెధవా" అని.

"లోజా చదువుకోమని కోప్పత్తావే అన్నాయిని. మలి చదువుకుంతుంతే కొత్తావేం నాన్నా" అని వచ్చీరాని మాటలతో ఏణ్ణర్థం పిల్లకూడా అన్నతో కృతి కలపాలి సాచ్చింది.

"అల్లా కొట్టుకుంటారేమండీ పిల్లల్ని వాళ్ళిప్పుడేం తప్పుచేశారని?" అంది భార్య రాధమ్మ అతని ఆగ్రహం దర్శ కోపాన్ని అర్థం చేసుకోలేక.

"నోర్ముయ్. నీకెందుకు? నా పిల్లల్ని నేను కొట్టుకుంటా. నాయిష్టం" కసురుకున్నాడు మూర్తి. మరి మాట్లాడలేదు రాధమ్మ.

భోంచేసి పడుకున్నాక యింటి కప్పుకేసి చూస్తూ అన్నాడు మూర్తి. "పిల్లలు పడుకున్నారా?"

"ఆ. యిప్పుడే పడుకున్నారు మీ ధర్మమా అని యింతదాకా ఏడ్చి." పన్నాయి నొక్కలు కొక్కండి రాధమ్మ.

బట్ట సరిచేసుకుంటూ లేచాడు మూర్తి. పిల్లల్ని దగ్గర్నే ముద్దెట్టుకున్నాడు అమాంతంగా. కళ్ళమ్మట నీళ్ళుకూడా కార్చాడు "మిమ్మల్ని నవసరంగా కొట్టాను నాన్నా" అంటూ.

"పసిపిల్లల్ని అలా నిద్రపోతుంటే ముద్దెట్టుకోకూడదు. అయినా యిప్పుడే మంత మించిపోయిందని" రెక్క పట్టుకు లేవదీస్తూ అంది రాధమ్మ.

"అయితే పెద్ద యాక మనల్ని పిల్లలు సరిగా చూస్తారంటావా?" అన్నాడు మూర్తి దుప్పటి కప్పుకుంటూ.

"ఏమిటా పిచ్చిమాటలు పడుకోక్కా." పక్కగా వత్తిగిల్లింది.

క్షణం అయాక ఉన్నట్టుండి లేచి చొక్కా వేసుకు బయల్దేరాడు "నాన్నతో మాట్లాడివస్తా. పనుందం"టూ.

అర్ధరాత్రి పదకొండు గంటల వేళ యిన్నాళ్లుగా లేనిది యివాళింత హుషారుగా మాట్లాడాలిసిన పనేమిటో అర్థం కాక శూన్యంలోకి చూస్తూ నిలబడిపోయింది రాధమ్మ.

★

రు 1000 బహుమానం

లెప్పర్ క్యూర్

(రిజిష్టర్డు)

కుష్ఠు, బొల్లి, సుఖరోగాదులకు

గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

లక్ష్మి అండ్ కో

(రిజిష్టర్డు)

H. O. వాల్తేరు. ఆర్. యస్.

బ్రాంచీలు:

2/135 బ్రాడ్వే, మదరాసు.

గాంధినగర్, విజయవాడ.

కటక్, సికింద్రాబాదు,

రాజమండ్రి etc.